@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | బుధవారం, 18 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక : 24 | పేజీలు: 04



# రేవంత్‌రెడ్డి అరెస్ట్

- డబ్బు, మద్యంతో గెలవాలని చూస్తున్నరు
- అందుకే కేసీఆర్ సవాల్ స్వీకరించలేదు
- గన్‌పార్కు వద్ద టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అరెస్ట్.. తీవ్ర ఉద్రిక్తత
- పోలీసులకు, కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్17:

హైదరాబాద్ గన్‌పార్కు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచకుండా ఉండాలని కేసీఆర్ కు ఛాలెంజ్ విసిరిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అమరవీరుల ముందు ప్రమాణం చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఆయన్ను అడ్డుకున్న పోలీసులు అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. రేవంత్ అరెస్టుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం రసవత్తరంగా మారింది. ఎన్నికల సమయంలో నగదు, మద్యం ఏరులై పారుతుందని ప్రతి ఒక్కరికి తెలుసు. మిగతా 2లో..

## బండ్లగూడ డిపోలో ఆర్టీసీ మహిళా కండక్టర్ ఆత్మహత్య

- ఆత్మహత్యపై విచారణ జరిపించాలని సిబ్బంది ఆందోళన

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్17:


నాగోల్ బండ్లగూడ డిపోలో ఆర్టీసీ మహిళా కండక్టర్ ఆత్మహత్యపై విచారణ జరిపించాలని సిబ్బంది ఆందోళనకు దిగారు. అధికారుల వేధింపులే ఆత్మహత్యకు కారణమని తోటి ఉద్యోగులు ఆరోపిస్తుండగా.. అలాంటిదేమీ లేదని అధికారులు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై ఎండీ స్పందించి తమకు న్యాయం చేయాలని మృతురాలి తల్లి విజ్ఞప్తి చేస్తోంది. కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని, టార్గెట్ల పేరుతో విధింపులు ఆపాలని.. మిగతా 2లో..

## 28న గ్లోబల్ కార్పొరేట్ సమ్మిట్..

- మరో అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానున్న హైదరాబాద్




2



## మోసపూరిత మాటలు నమ్మొద్దు

"సిద్ధిపేటలో ఎమ్మెల్యేగా నేను ఉన్నా.. హరీశ్‌రావు మాదిరి అభివృద్ధి చేయలేకపోయేవాడిని. సిద్ధిపేటకు మెడికల్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీలు వచ్చాయి. సిద్దిపేటకు హరీశ్‌రావు పట్టుబట్టి ఐటీహబ్ తెచ్చారు. రాష్ట్రంలోనే సిద్దిపేట అంటే గౌరవం, ప్రత్యేకత. గత ఎన్నికల్లో లక్ష పైచిలుకు మెజార్టీతో హరీశ్‌రావును గెలిపించారు. ఈ ఎన్నికల్లో లక్ష మెజార్టీ రికార్డు బద్దలుకొట్టాలి. ప్రతి ఎస్సీ కుటుంబానికి దళితబంధు ఇవ్వడమే కేసీఆర్ లక్ష్యం. దళితబంధు, బీసీలకు ఆర్థిక సాయం.. నిరంతరం సాగే పథకాలు. విడతల వారీగా అన్ని కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తాం"

– సీఎం కేసీఆర్

### ఆత్మహత్యలు చూసి కన్నీళ్లు పెట్టుకున్న

- తెలంగాణ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నాం
- చేనేతల కోసమే బతుకమ్మ చీరలు తీసుకొచ్చాం
- మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీదే అధికారం
- ఒకప్పుడు ఆత్మహత్యలు చూసి కన్నీళ్లు పెట్టుకున్నా
- సిరిసిల్లలో ఒకప్పుడు చేనేతల ఆత్మహత్యలు ఉండేవి
- మానేరు ప్రాజెక్టు సిరిసిల్లను సస్యశ్యామలం చేసింది
- సిరిసిల్లలో ఎంతో అభివృద్ధి జరిగింది
- సిరిసిల్ల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

నేటి ఫోకస్ న్యూస్, రాజన్న సిరిసిల్ల-అక్టోబర్17:

రైతుల కోసమే ధరణిని తీసుకువచ్చాం.. సమస్యలు ఉంటే పరిష్కరిస్తాం.. మోసపూరిత మాటలు నమ్మొద్దు అంటూ భారత రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో మిగతా 2లో..

## కళ్యాణలక్ష్మికి ధీటుగా కాంగ్రెస్ పథకం

- రూ.లక్షతో పాటు తులం బంగారం ఇచ్చేలా మార్పు
- కసరత్తు చేస్తున్న మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ శ్రీధర్ బాబు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్17:

తెలంగాణాలో వచ్చే నెల నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఎన్నికల హడావిడి మొదలైంది. ఈ ఎన్నికల పోరులో గెలుపొందాలని ఒక పార్టీకి మించి మరొకపార్టీ మిగతా 2లో..



## ప్రవళిక సూసైడ్‌ను రాజకీయం చేయొద్దు

- శివరామ్ అనే యువకుడి ప్రేమ వేధింపుల వల్లే నా బిడ్డ చనిపోయింది..
- చిక్కడపల్లి పీఎస్‌లో కేసు నమోదు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్17:

ఓ యువకుడి వేధింపులు తట్టుకోలేకే ప్రవళిక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆమె కుటుంబసభ్యులు తెలిపారు. శివరామ్? అనే యువకుడు ప్రేమ పేరుతో ఇబ్బందులకు గురి చేయడం వల్లే బలవన్మరణానికి పాల్పడిందన్నారు. తన బిడ్డ సూసైడ్‌కు కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ప్రవళిక ఆత్మహత్య విషయంలో మిగతా 2లో..






## తెలుగు రాష్ట్రాల్లో దసరాకు 620 ప్రత్యేక రైళ్లు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్17:

తెలుగు రాష్ట్రాల్లో దసరా వేడుకలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే రెండు రాష్ట్రాల్లోని విద్యాసంస్థలకు ప్రభుత్వాలు దసరా సెలవులు కూడా ప్రకటించాయి. ఉపాధి కోసం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ప్రతీయేట దసరా పండుగకు స్వస్థలాలకు వెళుతుంటారు. ఈసారి కూడా సొంతూర్లకు వెళ్లే వారి సంఖ్య భారీగానే ఉన్నట్లు మిగతా 2లో..


## 8 రోజులు వంద కోట్లు



- తెలంగాణలో ఓట్ల పండుగలో నోట్ల జాతర
- ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తున్న పోలీసులు
- గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు వెలికితీత

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్17:

ఇన్నాళ్లు బ్లాక్ మనీ పుట్టల్లో తల దాచుకున్న కట్టల పాములు ఇప్పుడు బుసలు కొడుతూ బయటకొస్తున్నాయి. ఓట్ల పండుగలో నోట్ల జాతర జరుగుతోంది. తెలంగాణ దంగల్‌లో నగదు, నగల తాయిలాల సిత్రాలు తళుక్కుమంటున్నాయి.కోడ్ కూసిందో లేదో పట్టుకుంటే కోట్లు బయటపడుతున్నాయి. పోలీసులు ఎక్కడ తనిఖీలు చేసినా. నోట్ల కట్టలు.. గుట్టలు గుట్టలుగా పట్టుబడుతున్నాయి. కోట్లాది రూపాయల నగదు.. మద్యం, గోల్డ్.. పలు రకాల వస్తువులు ఇలా అన్ని కూడా రూ.101 కోట్ల మార్క్ దాటయి. షెడ్యూల్ వచ్చిన అనతి కాలంలోనే రూ.101 కోట్ల మార్క్ దాటడం ప్రస్తుతం చర్చనీయాశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా అధికారులు ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని కవాడిగూడలో పోలీసులతనిఖీల్లో ఏకంగా 2 కోట్ల 9 లక్షల నగదు పట్టుబడింది. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి.. కారు సహా పైలట్ బైక్‌ను సీజ్ చేశారు. ఇక మియాపూర్‌లో కారులో చెక్ చేస్తే మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్

బుధవారం, 18 అక్టోబర్, 2023

# మోసపూరిత మాటలు నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి..)

భాగంగా సిరిసిల్లలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడిన సీఎం కేసీఆర్.. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ టార్గెట్ గా నిప్పులు చెరిగారు. తెలంగాణ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. చేనేతల కోసమే బతుకమ్మ చీరలు తీసుకొచ్చామని.. కొందరు రాజకీయం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఓట్ల అబద్దాలు చెప్పలేదని.. ఇచ్చిన హామీలను అమలు చేసి చూపుతున్నామని కేసీఆర్ పేర్కొన్నారు. మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీయే అధికారం చేపడుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్లలో ఒకప్పుడు ఆత్మహత్యలు చూసి కన్నీళ్లు పెట్టుకున్నానని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. 70 ఏళ్ల రాజకీయ చరిత్రలో సిరిసిల్లలో ఎన్నో సార్లు పర్యటించానని, సమైక్య పాలనలో నాశనం అయిపోయిందంటూ కేసీఆర్ పేర్కొన్నారు. అప్పర్ మానేరు ప్రాజెక్టుతో జలధార పరుగులు పెడుతున్నదంటూ పేర్కొన్నారు. నిండు కుండలా మారి మానేరు ప్రాజెక్టు సిరిసిల్లను సస్యాశ్యామలం చేసిందన్నారు. సిరిసిల్లలో ఎంతో అభివృద్ధి జరిగిందంటూ పేర్కొన్నిరు. సిరిసిల్లలో ఒకప్పుడు చేనేతల ఆత్మహత్యలు ఉండేవని.. చేనేతల అభివృద్ధి కోసం కేటీఆర్ ఎంతో చేశారంటూ అభినందించారు. 24 గంటల కరెంట్ విషయంపై మరోసారి కేసీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ అంటూ చెప్పిందని.. మోసపూరిత హామీలను నమ్మొద్దంటూ కేసీఆర్ పేర్కొన్నారు. ఓట్ల కోసం మోసపూరిత హామీలతో వస్తారని.. కాంగ్రెస్ ను నమ్మవద్దంటూ సూచించారు. మరికొందరు మతాల మధ్య గొడవలు పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తారని జాగ్రత్తగా ఉండాలంటూ సూచించారు. మరోసారి గులాబీ పార్టీని ఆశీర్వదించాలంటూ కేసీఆర్ కోరారు. జన్మభూమిని మించిన స్వర్గం లేదని.. సిద్ధిపేట గడ్డ తనను నాయకుడ్ని చేసిందని సీఎం కేసీఆర్ అన్నారు. మంగళవారం ఆయన



సిద్ధిపేటలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతూ, సిద్ధిపేట తనను తెలంగాణకు ముఖ్యమంత్రికి చేసిందని, సిద్ధిపేట రుణం జన్మలో ఏమిచ్చినా తీర్చుకోలేనన్నారు. "సిద్ధిపేటతో ఎంతో అనుబంధం నాకు ఉంది. సిద్ధిపేటలో నేను తిరగని పల్లె, ప్రాంతం లేదు. "చింతమడకలో నేను చిన్నవాణ్ణిగా ఉన్నప్పుడు మా అమ్మకు ఆరోగ్యం దెబ్బతింటే ఓ ముదిరాజ్ తల్లి నాకు పాలు పట్టింది" అంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సీఎం కేసీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. "సిద్ధిపేట మంచినీళ్ల పథకం రాష్ట్రానికే ఆదర్శం. సిద్ధిపేటను హరీశ్‌రావు ఎన్నో రెట్లు అభివృద్ధి చేశారు. సిద్ధిపేట అన్ని రకాలుగా అభివృద్ధి చెందింది. తెలంగాణలోనే సిద్ధిపేట వజ్రం తునుకలా తయారవుతోంది. ఆరు అడుగుల బుల్లెట్ హరీశ్‌రావు సిద్ధిపేటకు అప్పగించా" అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఈ రోజు సీఎం కేసీఆర్ ఆశీస్సులు, మీ దివెనలతో సిద్ధిపేటకి సేవ చేసే అవకాశం దక్కిందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. మరొక్కసారి సీఎం కేసీఆర్ ఆశీర్వదించి నాకు అవకాశం ఇచ్చారు. నాకు శ్వాస ఉన్నంత కాలం, జన్మ ఉన్నంత వరకు సీఎం కేసీఆర్‌కి, సిద్ధిపేట జనాలకే నా జీవితం అంకితం చేస్తాను. మీరు చూపించిన ప్రేమాభిమానాలకు నా చర్మం ఒలిచి మీకు చెప్పులు కట్టించిన తక్కువే. నా చివరి శ్వాస ఉన్నంతవరకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో మీకు సేవ చేస్తాను" అంటూ హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. ఇది ఎన్నికల ప్రచార సభలా లేదని, మన కలను నిజం చేసిన సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞత సభలా అనిపిస్తుందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్ధిపేట దశాబ్దాల కలను నిజం చేసిన నాయకుడు కేసీఆర్. ఆనాటి సీఎం ఎన్టీఆర్‌కు సిద్దిపేట జిల్లా కావాలని కేసీఆర్ వినతి పత్రం ఇచ్చారు. ఇప్పుడు ఆయనే సిద్దిపేటను జిల్లా చేశారు. సిద్దిపేటకి రైలు తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే. సిద్ధిపేటకి కాళేశ్వరం నీళ్లు వస్తాయంటే ప్రతి పక్షాలు ఎగతాళి చేశాయి. మూడేళ్లలో కాళేశ్వరం పూర్తి చేసి సిద్దిపేటకి నీళ్లు తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దే. తెలంగాణకి సీఎంగా ఉన్న ఆయన వ్యవసాయం చేస్తున్నారు. ఆయన ఓ రైతు బిడ్డ కాబట్టే.. రైతుల బాధలు ఆయనకు తెలుసు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. 'సిద్దిపేటకు భారీగా తరలివచ్చిన ఆత్మీయులైన సిద్దిపేట అన్నదమ్ముళ్లు, అక్కాచెల్లెల్లకు హృదయపూర్వక నమస్కారాలు. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ. ఈ మాట అన్నది సాక్షాత్తు శ్రీరామచంద్రుడు. జన్మభూమిని మించిన స్వర్గం లేదు. సిద్దిపేట పేరు విన్నా.. సిద్దిపేట భూమికి వచ్చినా.. సిద్దిపేట నా మనసులో కలిగే భావన ఇది. ఈ సిద్దిపేట గడ్డ నన్ను సాదింది. చదువు చెప్పింది. నాకు రాజకీయ జన్మనిచ్చింది. నన్ను నాయకున్ని చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యేంత ఎత్తుకు పెంచిన గడ్డ నా గడ్డ అని గర్వంగా మనవి చేసుకుంటున్నా. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా యావత్ దేశమే ఆశ్చర్యపడేలా.. అనేక రంగాల్లో ముందుకు తీసుకుపోతున్నా అంటే ఈ గడ్డ నుంచి నాకు దొరికిన రక్తం, మాంసం, బుద్ధి, బలం ఈ గడ్డ పుణ్యమే. నన్ను ఇంతవాన్ని చేసిన మాతృభూమి, కన్నతల్లికి మీ అందరి సాక్షిగా శిరస్సు వహించి నమస్కారం చేస్తున్నా' అన్నారు. 'నన్ను ప్రతిసారి విజేతగా నిలబెట్టిన ఈ గడ్డ రుణం ఈ జన్మలో ఏమిచ్చినా తీర్చుకోలేనని మనవి చేస్తున్నా. ఈ సభలో నాతో కలిసి పని చేసిన మిత్రులు, సహచరులు వందలాది మంది ఉన్నారు. అనేక జ్ఞాపకాలు, ఎంతో మంది ఆత్మీయులు ఉన్నారు. కొండంరాజ్‌పల్లి మాదన్న ఎక్కడ ఉన్నడో.. మా నవాబ్ సాబ్ ఎక్కడ ఉన్నాడో. నాకు డిపాజిట్ కట్టే తోర్నాల చంద్రారెడ్డి బావ ఎక్కడ ఉన్నడో. ఇలా అనేక మంది అనేక మంది ప్రతి గ్రామంలో వంద, మూడు వందల పేర్లు పెట్టి పిలిచేంత అభిమానం కలిగిన గడ్డ సిద్దిపేట గడ్డ. ఆ నాడు అంత అద్భుతమైన పద్ధతిలో ఈ గడ్డను ముందుకు తీసుకెళ్లేందుకు చాలా తిప్పలు పడ్డాం. ఒక సందర్భంగా జ్ఞాపకం చేసుకుంటే.. దామోదర్‌రావు, ఎంపీకి రంగనాయక్ సాగర్ నుంచి హెలికాప్టర్ నుంచి చూపించాను. సిద్దిపేటలో మంచినీళ్ల కరువు వస్తే వార్డుకో ట్యాంకు పెట్టి.. మిత్రులను వెంటేసుకొని బయలుదేరాం. సాయంత్రం వరకు ప్రయత్నం చేసి వంద బోర్లు వేస్తే నీళ్లు రాలే. ఒక్కొక్కటి జ్ఞాపకం చేసుకుంటే బాధేస్తుంది. మంచినీళ్ల కోసం సిద్దిపేట పడ్డ తిప్పలు. లోయర్ మానేరు నుంచి నీళ్లు తెచ్చుకొని జలజాతర చేసుకున్నాం. ఈ రోజు మిషన్ భగరీథ తెలంగాణ మొత్తం అమలవుతుందంటే.. సిద్దిపేట మంచినీళ్ల పథకమే దానికి పునాది. ఇక్కడి అనుభవమే అక్కడిదాకా.. బ్రహ్మాండంగా పని చేసిందని అన్నారు. రైతు సోదరులను హెచ్చరిస్తున్నా. మూడు సంవత్సరాలు రాత్రింబవళ్లు కష్టపడి ధరణి పోర్టల్ తీసుకొచ్చాం. రైతుల భూములు క్షేమంగా ఉండాలి. కౌలుకు ఇచ్చినంత మాత్రాన ఇంకొకరి పరం కావొద్దు అని ధరణిని తీసుకొచ్చాం. రిజిస్ట్రేషన్లు పావుగంటలో అయిపోతున్నాయి. ధరణి వల్ల 98 శాతం మంది రైతులకు మేలు జరిగింది. కాంగ్రెస్ పార్టీ భుజం మీద గొడ్డలి పెట్టుకుని రెడీగా ఉంది. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కూడా ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంలో విసిరేస్తారట. మళ్లీ వీఆర్‌వోలు, గిర్దావర్‌లు వాని భూమి వీనికి రాసి, వాని భూమి ఇంకోకరికి రాసి, మళ్లీ రైతులను కోర్టుల చుట్టు తిప్పే పరిస్థితి వస్తుంది. మీ మీద వీఆర్వో, గిర్దారవ్, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్, రెవెన్యూ సెక్రటరీ, సీసీఎల్ఏ, రెవెన్యూ మంత్రి ఉండేవారు. వీరిలో ఒకరికి కోపమొచ్చినా రైతు భూమి ఆగమయ్యేది. కానీ ఇవాళ ఆ అధికారం తీసేసి రైతులకే అధికారం ఇచ్చాం. మీ బొటన వేలి ప్రమేయం లేకుండా.. భూమి ఇతరులకు పోయే అవకాశం లేదు. మీ భూమి హక్కులు మీ బొటనవేలితోనే మారుతాయి. ఈ సిగ్గుమాలిన కాంగ్రెస్ మాటలు నమ్మకండి.. ఇవాళ ధరణి పుణ్యం వల్ల పల్లెలు ప్రశాంతంగా ఉన్నాయి. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదం వచ్చి నెత్తిన పడుతది. మళ్లీ కథ మొదటికి వస్తది.. చాలా అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. అనేక రంగాల్లో.. మనం నంబర్‌వన్‌గా ఉన్నాం అని కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# రేవంత్ రెడ్డి అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో భారీ నగదు, మద్యాన్ని పోలీసులు సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రలోభాలను తగ్గించేందుకు ఓవైపు ఎన్నికల అధికారులు.. మరోవైపు పోలీసులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం ఎలక్షన్?లో ఎటువంటి ప్రలోభాలు పెట్టకూడదని.. డబ్బు, మద్యం పంచకుండా ప్రచారం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్?కు సవాల్ విసిరారు. ఈ సవాల్?లో భాగంగా.. ఇవాళ హైదరబాద్?లో అమరవీరుల స్థూపం ప్రమాణం చేసేందుకు వెళ్లారు. అప్పటికే అక్కడ భారీగా మోహరించ ిన పోలీసులు రేవంత్? రెడ్డి ని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఓ వాహనంలో ఆయన్ను గాంధీ భవన్?కు తరలించారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి పోలీసుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు కేసీఆర్ సర్కార్ తీరుపైనా విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి కుంటుపడిందని రేవంత్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆడుకుంటోందని మండిపడ్డారు. గ్రూప్-2 పోస్ట్?పోన్?తో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన ప్రవళిక విషయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన డీసీపీపై కేసు పెడతామని రేవంత్ రెడ్డి తెలిపారు. మరణించిన చెందిన అమ్మాయి ఫోన్ సీజ్ చేస్తే సమాచారం బయటకు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. సీజ్ చేసిన ప్రవళిక ఫోన్ ఓపెన్ చేయాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలని.. ఫోన్ సమాచారం పై ఫోరెన్సిక్ నివేదిక రాక ముందే డీసీపీ ప్రెస్‌మీట్ ఎలా పెడతారని నిలదీశారు. డీసీపీపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. మరోవైపు రేవంత్ అరెస్టుతో కాంగ్రెస్? నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పోలీసుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో వారిని అక్కడి నుంచి పంపేందుకు పోలీసులు ప్రయత్నించగా.. పోలీసులు, కాంగ్రెస్ నేతలకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం అక్కడి నుంచి వారిని పోలీసులు వాహనాల్లో తరలించారు. సీఎం కేసీఆర్? ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ చేసి గెలవాలని చూస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్?రెడ్డి ఆరోపించారు. అందువల్లే తాము విసిరిన సవాల్?ను స్వీకరించలేదన్నారు. బీఆర్?ఎస్? అధినేత అమరవీరుల స్థూపం వద్దకు రాకపోవడంతో ఎన్నికల్లో గెలిచేందుకు డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారని తమకు స్పష్టత వచ్చిందన్నారు. బీఆర్?ఎస్? పార్టీవి ఎప్పుడూ దిగజారుడు రాజకీయాలేనని రేవంత్‌రెడ్డి విమర్శించారు. హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో ఆ పార్టీ ఏం చేసిందో, చివరకు ఏమైందో ప్రజలు చూశారన్నారు. డబ్బు, మద్యంతో ఉప ఎన్నికలు గెలిచిన చరిత్ర బీఆర్?ఎస్?ది అంటూ దుయ్యబట్టారు. అలా ఎన్నికలు గెలవాలని తాము ఎప్పుడూ అనుకోలేదని తెలిపారు. గాంధీ భవన్?లో ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ రెడ్డి ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రేపటి ఎన్నికల్లో సిద్ధాంతాలు ప్రచారం చేసి ఓట్లు అడుగుదామని రేవంత్‌రెడ్డి సవాల్? విసిరారు. 6 గ్యారంటీలు ప్రచారం చేసే తాము ఓట్లు అడుగుతామని.. మేనిఫెస్టో చూపించి ఓట్లు అడిగేందుకు బీఆర్?ఎస్? సిద్ధమా అని ప్రశ్నించారు. ప్రజలను మరోసారి మోసం చేయాలనేది కేసీఆర్ యోచన అని ఆరోపించారు. డబ్బు, మద్యం పంపిణీ చేసి ఎన్నికల్లో గెలవాలని కేసీఆర్? చూస్తున్నారన్న రేవంత్?.. బీఆర్?ఎస్? నేతలు నిజంగా ఉద్యమకారులైతే అమరవీరుల స్థూపం వద్ద ప్రమాణం చేద్దామన్న తమ సవాల్?ను స్వీకరించాలని ఛాలెంజ్? చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్? పదే పదే కాంగ్రెస్?పై ఆరోపణలు చేస్తున్నారు. డబ్బులు, మందు పంచి ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని వాళ్లు ఆరోపిస్తున్నారు. మాపై ఆరోపణలు చేస్తున్న కేసీఆర్?కు నేను సూటిగా సవాల్ విసిరా. చుక్క మందు, డబ్బు పంచకుండా ఎన్నికలు నిర్వహించాలని ఛాలెంజ్? చేశా. అమరవీరుల స్థూపం దగ్గరకు వచ్చి ప్రమాణం చేద్దామని ఆహ్వానించా. కేసీఆర్ రాకపోగా.. అమరుల స్థూపం వద్దకు వెళితే నన్ను అడ్డుకున్నారు. మా సవాల్ స్వీకరించకపోవడంతో.. కేసీఆర్ ఎన్నికల్లో డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారని స్పష్టత వచ్చిందన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేశామని నమ్మితే కేసీఆర్ ప్రమాణం చేయాలన్నారు. కేసీఆర్? చెప్పిన నిధులు, నియామకాలు ఆయన ఇంటికే వెళు న్నాయని రేవంత్?రెడ్డి విమర్శించారు. ఎక్కడ పైసలు దొరికినా.. కాంగ్రెస్‌వే అంటూ బురద జల్లుతున్నారని మండిపడ్డారు. అమరవీరుల స్థూపంపై ప్రమాణం చేద్దామని రమ్మంటే కేసీఆర్ రాలేదని.. పైగా అక్కడికి వెళ్లిన తనను ముందస్తు అనుమతి పేరుతో పోలీసులు అడ్డుకున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్?లోకి రావాలని ప్రతాప్?రెడ్డికి ఆహ్వానం..: అంతకుముందు మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బీఆర్?ఎస్? నాయకులు చెవులపల్లి ప్రతాప్?రెడ్డి ఇంటికి రేవంత్?రెడ్డి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ప్రతాప్?రెడ్డిని కోరారు. కాంగ్రెస్?లో చేరేందుకు ప్రతాప్?రెడ్డి సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు.. కార్యకర్తలను, అభిమానులను కలిసిన అనంతరం తన కార్యాచరణ వెల్లడిస్తానని ప్రతాప్?రెడ్డి స్పష్టం చేశారు.

## 28న గ్లోబల్ కార్పొరేట్ సమ్మిట్..

నేటి ఫోకస్‌న్యూస్, హైదరాబాద్-అక్టోబర్17:

హైదరాబాద్ మరో అంతర్జాతీయ సదస్సుకు వేదిక కాబోతున్నది. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్‌టీసీసీఐ) ఆధ్వర్యంలో ఈ నెల 28న గ్లోబల్ కార్పొరేట్ సమ్మిట్ 2023ని నిర్వహిస్తున్నారు. రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టీసీసీఐ ప్రధాన కార్యాలయంలో జరగనున్న ఈ సదస్సులో పరిశ్రమల రంగంలో పెట్టుబడులు, ఆర్థికపరమైన అంశాలు, భవిష్యత్తు వ్యూహాలు, సుస్థిరాభివృద్ధి, సంపద సృష్టి తదితర అంశాలపై చర్చించనున్నారు. సౌత్ సుడాన్ ప్రధాని ప్రత్యేక సలహాదారు, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ దీపక్ వోహ్రా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ సదస్సుకు తెలంగాణ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ పర్వీందర్ సింగ్ గౌరవ అతిథిగా పాల్గొంటున్నారు.

## 8 రోజులు రూ.వంద కోట్లు

(మొదటి పేజీ తరువాయి..)

17 కేజీల బంగారం.. 17 కేజీల వెండి దొరికింది. బిల్లులు చూపకపోవడంతో సరుకును స్వాధీనం చేసుకుని ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం వంజిరి చెక్ పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీల్లో 99 లక్షలు పట్టుపడ్డాయి. కరీంనగర్‌లో ఓ వాహనంలో 2 కోట్ల 36లక్షల 50వేల క్యాష్ పట్టుబడింది. మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం లాల్ కోట చౌరస్తా చెక్ పోస్ట్ దగ్గర తనిఖీల్లో భారీ నగదు పట్టుబడింది. రాయచూర్ నుంచి నల్గొండ వెళు న్న డీసీఎం వాహనంలో ఆరుగురి దగ్గర 35లక్షల 49వేలు పట్టుకుని సీజ్ చేసిన పోలీసులు. నల్గొండ జిల్లా వాడపల్లిలో 3.04 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. నల్గొండ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 8కోట్ల మేర నగదు, 40 లక్షల విలువైన మద్యం, కోటి రూపాయల విలువైన బంగారం స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణలో ఇప్పటివరకు 56 కోట్ల రూపాయల వరకు నగదు సీజ్ చేశారు పోలీసులు. ఇప్పటివరకు దాదాపు 72 కిలోల వరకు బంగారం, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. 429 కేజీల వెండి, 42 వజ్రాలను స్వాధీనం చేసుకున్నారు. బంగారం, వెండి, డైమాండ్ల విలువ దాదాపు 39 కోట్లు ఉంటుంది. మరోవైపు 7 కోట్ల రూపాయల విలువైన మద్యం, మాదక ద్రవ్యాలను ఇప్పటిదాకా స్వాధీనం చేసుకున్నారు. గత వారం రోజుల్లో 50 వరకు వైన్‌షాపులకు సంబంధించి 3 కోట్ల వరకు నగదు సీజ్ చేశారు. మొత్తం విలువ రూ.101కోట్ల మార్క్ దాటినట్లు అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో అక్టోబర్ 9 నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని%ా% అప్పటి నుంచి తెలంగాణలో ఎన్నికలకు సంబంధించిన నగదు పెద్ద మొత్తంలో పట్టుబడటం చర్చనీయాంశంగా మారింది. ఈ మొత్తం కూడా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పట్టుబడిన సొమ్ముతో సమానమని అధికారులు తెలిపారు. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ సరిహద్దులతో పాటు.. తెలంగాణ వ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలు చేస్తున్నారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు సమీపంలో పోలీసులు తనిఖీలు జరిపారు. కర్నూలు నుంచి హైదరాబాద్ వెళుతున్న కారులో 26 లక్షల 50 వేల 600 వందల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు నర్సంపేట పట్టణం వరంగల్ రోడ్‌లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ దగ్గర తనిఖీలు చేపట్టారు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య. ఇక మంచిర్యాల జిల్లా నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు జరిపారు డీసీపీ సుధీర్. మహారాష్ట్ర నుంచి తెలంగాణకు నగదు తీసుకురాకుండా ఉండేందుకు తనిఖీలు ముమ్మరం చేశారు.

## ప్రవళిక సూసైడ్‌ను రాజకీయం చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి..)

రాజకీయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. ఈ కేసులో శివరామ్?ను నిందితుడిగా చేర్చిన పోలీసులు.. అతడి కోసం గాలిస్తున్నారు.? తమలాగా పిల్లలు కూలీ పనులు చేసుకోవద్దని.. ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలనే ఉద్దేశంతో కష్టపడి కోచింగ్ ఇప్పించామన్నారు. కానీ ఓ యువకుడు ప్రేమ పేరుతో ప్రవళికను వేధించాడని.. ఆ వేధింపులు తట్టుకోలేకే ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని వెల్లడించారు. ప్రవళిక ఆత్మహత్యకు కారణమైన వ్యక్తి శివరామ్?ను కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు. ఈ క్రమంలోనే తాము బిడ్డపోయిన బాధలో ఉన్నామని.. రాజకీయాలుంటే ఆయా పార్టీలు చూసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ వేధింపులు తట్టుకోలేక మా బిడ్డ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కూలీ పనులు చేసుకొని నా కుమారుడు, కుమార్తెలను పెంచి పెద్ద చేశాం. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే ఉద్దేశంతో కోచింగ్ కోసం రెండేళ్ల క్రితం ఇద్దరినీ హైదరాబాద్ పంపించాం. ప్రేమ పేరుతో శివరామ్? అనే యువకుడు వేధించడం వల్లే మా బిడ్డ చనిపోయింది. ప్రవళిక ఆత్మహత్య విషయంలో కొంతమంది రాజకీయం చేస్తున్నారు. ఏమైనా ఉంటే పార్టీల పరంగా చూసుకోవాలి తప్పితే... మమ్మల్ని ఉపయోగించుకోవడం తగదని, ప్రవళిక తల్లి మర్రి విజయమ్మ అన్నారు. శివరామ్? అనే యువకుడు తమ సోదరిని తరచూ వేధించేవాడని ప్రవళిక సోదరుడు మర్రి ప్రణయ్? తెలిపారు. చదువుకునే సమయంలో ఫోన్ చేసి ఇబ్బంది పెట్టేవాడని.. కాల్? లిఫ్ట్ చేయకపోతే తన స్నేహితురాళ్లకు ఫోన్ చేసేవాడని వివరించారు. శివరామ్ వేధింపులు తట్టుకోలేక తమ సోదరి ఆత్మహత్యకు పాల్పడిందని వివరించారు. శివరామ్?ను ఎన్?కౌంటర్ చేస్తేనే ప్రవళిక ఆత్మ శాంతిస్తుందన్నాడు. ఈ క్రమంలోనే ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ వాళ్లు అంటున్నార ని.. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. రాజకీయ నేతలు వచ్చి తమను ఇబ్బందిపెడుతున్నారని.. సోదరి చనిపోయిన బాధలో తాము ఉంటే ఇంటికి వచ్చి రాజకీయాలు చేయడం తగదన్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీలు ఏమైనా ఉంటే రాజకీయంగా చూసుకోవాలన్నారు. శివరామ్?పై కేసు నమోదు..: ఇదిలా ఉండగా.. ప్రవళిక ఆత్మహత్య ఘటనలో చిక్కడపల్లి పోలీసులు శివరామ్?ను నిందితుడిగా చేర్చారు. శివరామ్? పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేయడంతోనే ప్రవళిక ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఆధారాలు సేకరించారు. ఈ మేరకు ప్రవళిక తన సోదరికి మెసేజ్ చేసినట్లు గుర్తించారు. యువతి కుటుంబ సభ్యులు సైతం ఇదే విషయాన్ని పోలీసులకు వెల్లడించారు. దీంతో శివరామ్?పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం శివరామ్? పరారీలో ఉన్నాడని.. అతడి కోసం బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నట్లు తెలిపారు.

## కళ్యాణలక్ష్మికి ధీటుగా కాంగ్రెస్ పథకం

(మొదటి పేజీ తరువాయి..)

పోటీపడుతున్నాయి. కర్ణాటకలో గెలుపొందిన ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెలంగాణలో గెలుపొందాలని గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే కర్ణాటక ఫార్ములానే తెలంగాణాలోనూ మహిళా ఓటర్లనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను రూపొందించనుంది. గతంలో కెసిఆర్ వధువులకు ఉపయోగకరంగా 'కల్యాణ లక్ష్మీ' పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం పేరు మార్చి 'మహాలక్ష్మీ' స్కీంగా కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో చేర్చేందుకు ప్రయత్నిస్తోంది. ఈ పథకం కింద వధువుకు 10 గ్రాముల బంగారం, అలాగే వధువు కుటుంబానికి లక్ష రూపాయల్ని అందజేసేందుకు కాంగ్రెస్ సీనియర్ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్ శ్రీధర్‌బాబు మంగళవారం తెలిపారు. అయితే ఈ సిఫార్సు ్ర÷నైల్ కాదని.. ఈ హామీ అమలుపై పిసిసి, ఎఐసిసి తీసుకున్న నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుందని శ్రీధర్‌బాబు అన్నారు. కాగా, ఇప్పటికే కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో 'మహాలక్ష్మీ' పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500, రూ.500లకే ఎల్‌పిజి సిలిండర్, మహిళలకు ఉచిత ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలనిచ్చింది.

## బండ్లగూడ డిపోలో ఆర్టీసీ మహిళా కండక్టర్ ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి..)

లేకుంటే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. బండ్లగూడ డిపోలో పనిచేస్తున్న శ్రీవిద్య.. రెండ్రోజుల కిందట స్లీపింగ్ టాబ్లెట్స్ మింగేసింది. గమనించిన కుటుంబసభ్యులు హాస్పిటల్?కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం చనిపోయింది. శ్రీవిద్య డ్యూటీ చేసే రూట్ లో హై టెన్షన్ లైన్ కారణంగా బస్టాప్ మార్చారని, డ్యూటీలో భాగంగా ఓ కాలనీకి బస్ వెళ్లకపోవటంతో ఫిర్యాదు వచ్చింది. దీనిపై డ్రైవర్?ను, కండక్టర్ శ్రీవిద్యను అధికారులు మందలించారని సిబ్బంది తెలిపారు. ఆ కారణంతోనే మహిళా కండక్టర్ సూసైడ్ చేసుకుందని వాపోయారు. ఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ జోక్యం చేసుకొని విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మృతురాలి తల్లి, తోటి ఉద్యోగులు డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో దసరాకు 620 ప్రత్యేక రైళ్లు

(మొదటి పేజీ తరువాయి..)


తెలుస్తోంది. ఇక సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు రైలు ప్రయాణాన్ని ఎంచుకుంటుంటారు. అయితే పండగ నేపథ్యంలో నెల రోజులు ముందుగానే రిజర్వేషన్ భోగీలలోని సీట్లన్నీ బుక్ అయ్యిపోతాయి. దీంతో పండుగకు ఇళ్లకు పోయేవాల్లకు సీట్లు దొరకడం కష్టంగా మారుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు దక్షిణ మధ్య రైల్వే తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు 620 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. దసరా రద్దీని నివారించేందుకు ఈ మేరకు ఈ ప్రత్యేక రైళ్లను రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. దీంతో తెలంగాణలోని కాచిగూడ, లింగంపల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్ సహా ప్రధాన రైల్వే స్టేషన్ల నుంచి వివిధ ప్రాంతాలకు ఈ ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, తిరుపతి, రాజమండ్రి సహా పలు ప్రాంతాల నుంచి ప్రయాణికుల రాకపోకలు అధికంగా సాగిస్తుంటారు. దీంతో ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లే వారి కోసం ప్రత్యేక రైళ్లను కూడా ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. అక్టోబరు 19వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఈ ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు తన ప్రకటనలో దక్షిణ మధ్య రైల్వే వివరించింది. అక్టోబర్ 20 వ తేదీ నుంచి 29వ తేదీ మధ్య కాకినాడ నుంచి కాచిగూడకు ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. ఈ ప్రత్యేక రైళ్లు మల్కాజిగిరి, పిడుగురాళ్ల, రెండు రూట్లలో సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, నల్గొండ, మిర్యాలగూడ, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్ల మధ్య నడుస్తాయి. ఇక మరోవైపు ప్రయాణికుల అభ్యర్థనల మేరకు ఏపీకి ప్రత్యేక బస్సులను జూబ్లీ బస్ స్టేషన్ మీదుగా విజయవాడకు టీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది. మియాపూర్ నుంచి బయలుదేరే 24 సర్వీసులను ఎంజీబీఎస్ కాకుండా జేబీఎస్ ద్వారా నడపాలని నిర్ణయించింది.

# కాంగ్రెస్‌లో చేరికల జోష్

## హస్తం గూటికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే!

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్17:**

రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వేడి రాజుకుంది. ఈ మేరకు కాంగ్రెస్‌లోకి చేరికలు ఊపందుకున్నాయి. తాజాగా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు..హైదరాబాద్?లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరతారన్న ఊహాగానాలు మొదలైయ్యాయి. అలాగే మిగిలిన నియోజకవర్గాల్లో కొందరు బీఆర్ఎస్, బీజేపీ నేతలు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా బోథ్ నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు.. హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలవడం చర్చనీయాంశంగా మారింది. ఆయన త్వరలో కాంగ్రెస్?లో చేరనున్నట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. బీఆర్ఎస్ బోథ్‌అసెంబ్లీ టికెట్‌ను అనిల్ జాదవ్‌కు ఇచ్చినప్పటి నుంచి బాపురావు.. బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉన్నారు. అప్పటి నుంచి ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇక ఆ పార్టీలో ఉండలేక ఆయన కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఒకవేళ కాంగ్రెస్‌లో చేరితే.. రెండో జాబితా లో బోథ్ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ వస్తుందనే ఆశతో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో పలు నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. షాద్‌నగర్, కొడంగల్, కల్వకుర్తి నియోజకవర్గాలకు చెందిన నాయకులకు జూబ్లీహిల్స్?లోని తన నివాసంలో రేవంత్ రెడ్డి



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన మాజీ ఎంపీపీలు రాంరెడ్డి, సాంబయ్య గౌడ్, సర్పంచ్ లక్ష్మణ్? నాయక్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు హస్తం గూటికి చేరారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిలో కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలానికి చెందిన పలువురు నేతలు ఉన్నారు. షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు ప్రతాప్, మంజుల, బాల్ రాజు, గోపాల్, రాములు, యాదయ్య, జహంగీర్, కౌన్సిలర్లు, ఇతర నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్?ఎస్? పార్టీకి భారీ షాక్? తగిలింది. ఆ నియోజకవర్గానికి చెందిన మాదాపూర్, హాఫీజ్‌పేట్ డివిజన్‌ల బీఆర్ఎస్ కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, పూజిత జగదీశ్వర్ గౌడ్ దంపతులను కాంగ్రెస్‌లో చేరారు. జగదీశ్వర్‌గౌడ్ జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్?గా కొనసాగుతున్నారు. వీరిద్దరిని రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కోదాడ, నల్లొండ బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరిక : కోదాడకు చెందిన బీఆర్ఎస్ నేతలు ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కన్మంత్ రెడ్డి, శశిధర్?రెడ్డి, వెర్నేని వెంకటరత్నబాబు హస్తం కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు జడ్పీటీసీలు, ముగ్గురు ఎంపీపీలు హస్తం తీర్థం పుచ్చుకున్నారు. నల్గొండ బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్‌లు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. లోటస్‌పాండ్‌లోని కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ఈ చేరికలు జరిగాయి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. నల్గొండలో ఉన్న బలానికి ఈ చేరికలు మరింత బలాన్ని ఇచ్చాయని చెప్పారు.

---

## జీటీఏ డెట్రాయిట్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్17:**

గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (జీటీఏ) ఆధ్వర్యంలో డెట్రాయిట్ చాప్టర్‌లో మంగళవారం బతుకమ్మ పండుగ వేడుకగా జరిగింది. వందలాది మంది మహిళలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా బతుకమ్మలను పేర్చి.. గౌరీ దేవిని స్మరిస్తూ జానపద పాటలు పాడుతూ, ఆటలు ఆడారు. ఈ సందర్భంగా జీటీఏ యూఎస్ఏ ప్రెసిడెంట్ ప్రవీణ్ కేసిరెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచమంతా వ్యాపింపజేయడం సంతోషంగా ఉందన్నారు. నగరంలో మొదటిసారిగా జరిగిన ఈ వేడుకకు అపూర్వమైన స్పందన లభించిందన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు రుచికరమైన ఆహారం, ఫేస్ పెయింటింగ్ వంటి వినోద కార్యక్రమాలు నిర్వహించారు. సుమారుగా 50 మంది వలంటీర్లు బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయడంలో తమవంతుగా కృషి చేశారు. సుమారు 1500 మంది హాజరై, నోవి సివిక్ సెంటర్ భవన సదుపాయానికి వచ్చి భక్తి శ్రద్ధలతో ఈ వేడుకను నిర్వహించారు. అదేవిధంగా..కొలరాడోలోని డెన్వర్ చాప్టర్‌లోనూ బతుకమ్మ వేడుకను వైభవంగా నిర్వహించారు. నిర్వహణ కమిటీ సభ్యులు సుష్మా పదుకొణె, సుమ కలువల, స్వప్న చింతపల్లి, స్వప్న కాల్వల కార్యక్రమాన్ని పర్యవేక్షించింది. జీటీఏ యూఎస్ఏ ట్రస్టీ బోర్డు సభ్యులు కృష్ణప్రసాద్ జలిగామ, సంతోష్ కాకులవరం, మల్లికార్జున్ పడుకోనే, మహేష్ వెనుకదాసుల, డెట్రాయిట్ నగర బాధ్యులు కమల్ పిన్నపురెడ్డి, వెంకట్ వదనాల, లక్ష్మీనారాయణ కర్నాల, మధుసూధన్ రెడ్డి మాలుగారి, సత్యధీర్ గంగసాని, శ్రీరామ్ జాల, కరుణాకర్ కందుకూరి, యుగంధర్ భూమిరెడ్డి, యాదగిరి ఐలేని, వెంకట్ నటాల, ప్రేమ్ రెడ్డి చింతపల్లి, అరుణ్ బచ్చు, వినోద్ ఆత్మకూర్, డాక్టర్ రాకేష్ లట్టుపల్లి, మహేశ్ బాబు బురుల్లు, వలంటీర్లు సురేందర్ నాగిరెడ్డి, సాయినాథ్ లచ్చిరెడ్డిగారి, సందీప్ నారాయణప్ప, గోవింద్రాజన్ తట్టాయి, రాహుల్ పాల్ రెడ్డి, అభిలాష్ భూమిరెడ్డి, రమాకాంత్ బానూరి పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో ఎమ్మెల్యే రామన్న భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

**నేటి ఫోకస్ న్యూస్, ఆదిలాబాద్-అక్టోబర్17:**

ఆదిలాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జోగు రామన్న ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం ఆయన ఆదిలాబాద్ రూరల్ మండలం జందాపూర్ ఎక్స్‌రోడ్ నుంచి భోరజ్ మండలం కేంద్రం వరకు నాలుగు కిలో మీటర్ల మేర ఎన్‌హెచ్-44 మీదుగా వందలాది మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నా రు. మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు అనంతరం భోరజ్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ వంద సీట్లలో విజయం సాధిస్తోందని, ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి హ్యాట్రిక్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా పార్టీ పటిష్టతకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్‌ది ఆచరణయోగ్యమైన మేనిఫెస్టో : ఎమ్మెల్యే గండ్ర

**నేటి ఫోకస్ న్యూస్, జయశంకర్ భూపాలపల్లి-అక్టోబర్17:**

బీఆర్ఎస్‌ది ఆచరణ యోగ్యమైన మేనిఫెస్టో, కార్యకర్తలు మేనిఫెస్టోలోని పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఒక్క ఓటుతో ఐదేళ్లు సేవకుడిగా పనిచేసిన. ఈ ఐదేండ్లలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాననిమరోసారి గెలిపిస్తే అభివృద్ధిని కొనసాగిస్తానని హామీనిచ్చారు.సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్రానికి రక్షణ అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే అంధకారమేనన్నారు. ప్రజలను అష్టకష్టాలను పెట్టిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. మాయమాటలతో ఓట్ల కోసం వస్తున్న ఆ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. కండ్ల ముందు జరుగుతున్న అభివృద్ధిని చూసి పనిచేసే వారికి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్17:**

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వ హిం చారు. తెలంగాణా సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ పండగకు సచివాలయంలోని ఉన్నతాధికారుల నుంచి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. బతుకమ్మ, కోలాట పాటలతో అలరించారు. అనంతరం బతుకమ్మలను హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు.



## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు

- సీఎం కేసీఆర్ వెంటే తెలంగాణ సమాజం
- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

**నేటి ఫోకస్ న్యూస్, మహబూబాబాద్-అక్టోబర్17:**

తెలంగాణ రాష్ట్రం వచ్చాక దుర్భిక్షం పోయి సుభిక్షం అయింది. సీఎం కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర సంపదను పెంచి ఆ సంపదను ప్రజలకు పెంచుతున్నదని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రజల ఆదాయం పెరిగింది, ఉపాధి అవకాశాలు పెరిగి మౌలిక సౌకర్యాలు మెరుగుపడ్డాయన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్. 2014, 2018 ఎన్నికల్లో పట్టిన గతే కాంగ్రెస్, బీజేపీకి పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలు కానీ హామీలను ఇస్తున్నారు. ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేసి ఉంటే ఇక్కడ ప్రజలు కొంతైనా నమ్మేవారని పేర్కొన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి, ఇప్పుడు డబ్బులకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ టికెట్లు అమ్ముకుంటున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని చెప్పినా ప్రజలు కేసీఆర్‌ను మాత్రమే నమ్ముతారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొంటారు.
..

---

## నెత్తురు బారిన ఈ నేలలో

# పుష్కలంగా సాగునీళ్లు

- నేడు ప్రాజెక్టులతో గోదావరి జలాలు మన బీళ్లకు మళ్లుతున్నాయి
- కన్నీళ్లు కారిన ఈ నేలలో పుష్కలంగా సాగు, తాగునీరు
- సిరిసిల్ల నియోజకవర్గంలో కలలో కూడా ఊహించని సంక్షేమం
- రాష్ట్ర వ్యాప్తంగా కూడా అభివృద్ధి జరుగుతోంది
- మన కండ్ల ముందు అభివృద్ధి కనబడుతుంది
- అప్పర్ మానేరు నేడు మత్తడి దుంకుతున్నది
- అందుకు కారణం సీఎం కేసీఆర్ ముందుచూపే
- సిరిసిల్ల జిల్లా ప్రజా ఆశీర్వాద సభలో కేటీఆర్




**నేటి ఫోకస్ న్యూస్, రాజన్న సిరిసిల్ల-అక్టోబర్17:**

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చి.. మల్లన్నసాగర్‌ను నింపి, కూడవెల్లి వాగు ద్వారా మన బీళ్లకు మళ్లుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. నెత్తురు బారిన ఈ నేలలో నీళ్లు పారుతున్నాయి. కన్నీళ్లు కారిన ఈ నేలలో సాగు తాగునీరు పుష్కలంగా వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కలలో కూడా ఊహించని సంక్షేమం, అభివృద్ధి జరిగిందని కేటీఆర్ తెలిపారు. అంతే కాదు రాష్ట్ర వ్యాప్తంగా కూడా అభివృద్ధి జరుగుతోంది. మన కండ్ల ముందు కనబడుతుంది. అప్పర్ మానేరు మత్తడి దుంకుతున్నది అంటే దానికి కారణం కేసీఆర్. సిరిసిల్ల నేతన్నల జీవితాలు, బతుకులు మారాయి. ఇది నేతల, చేతల, చేనేతల ప్రభుత్వం. సిరిసిల్ల ఇవాళ కలలో ఊహించని విధంగా జిల్లా అయింది. 90 కిలోమీటర్ల పోయే బాధ తప్పింది. మన సిరిసిల్లలోనే కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులందరూ కొలువుదీరారు. ఇవాళ జిల్లాకు మెడికల్ కాలేజీ తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌ది. ఇంజినీరింగ్ కాలేజీ, వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీతో పాటు అన్ని విద్యాసంస్థలు ఇచ్చారు. కేజీ టు పీజీ విద్యను కూడా ఇక్కడే మొదటిసారిగా ప్రారంభించారని కేటీఆర్ తెలిపారు. జిల్లాలో ఆరున్నర మీటర్లు భూగర్భ జలాలు పెరిగాయి. ఐఏఎస్ అధికారుల శిక్షణలో సిరిసిల్ల గురించి చర్చ జరుగుతుంది. సిరిసిల్లకు అడగకుండానే అన్ని ఇచ్చారు. మా ఆడబిడ్డల ఆధారాభిమానంతో, అన్నదమ్ముళ్ల ఆశీర్వాదంతో తప్పకుండా మళ్లీ గులాబీ జెండా ఎగురవేస్తాం. మీ నాయకత్వానికి మళ్లీ సిరిసిల్ల జై కొడుతుంది. హ్యాట్రిక్ సీఎం కోసం సిరిసిల్ల ప్రజలు ఆశీర్వాదం ఇస్తారు. మీ ప్రేమ, ఆశీర్వాదం భవిష్యత్‌లో కూడా ఉండాలని కోరుకుంటున్నాను అని పేర్కొంటూ కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

---

## మునుగోడుపై సీపీఐ తలపట్టు

- కాంగ్రెస్ పొత్తులో మునుగోడు కావాల్సిందేనని పట్టు
- బెల్లంపల్లి, మునుగోడు, వైరా, కొత్తగూడెం, హుస్నాబాద్ స్థానాలను కేటాయించాలని ఒత్తిడి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్17:**

మునుగోడు సీటు సీపీఐ రాష్ట్ర ముఖ్య నేతల మధ్య విభేదాలకు దారితీసింది. ఈ విభేదాలు సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశంలో తీవ్ర చర్చ జరిగి తారస్థాయికి చేరాయి. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి పల్లా వెంకట్‌రెడ్డి మధ్య మా టామాట పెరిగినట్టు సమాచారం. కొత్తగూడెం సీటు కోసమే కూనంనేని తాపత్రయపడుతున్నారని, కాంగ్రెస్ పొత్తులో మునుగోడు సీటు కచ్చితంగా ఉండాల్సిందేనని పల్లా వెంకట్‌రెడ్డి గట్టిగా డిమాండ్ చేసినట్టు తెలిసింది. సీపీఐ కోరినట్టు బెల్లంపల్లి, మునుగోడు, వైరా, కొత్తగూడెం, హుస్నాబాద్ స్థానాలను కేటా యించాలని ఆ పార్టీ నేతలు పట్టుపడుతున్నారు. ఈ జాబితాలో చెన్నూరు లేకపోయినా కేటాయిం చడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు సీటు కేటాయించాల్సిందేనని నల్లగొండ జిల్లా నేతలు పట్టుబడుతున్నారు. ఐదు స్థానాలు కేటాయించాల్సిందేనని, లేదంటే ఇతర వామపక్షాలతో కలిసి పార్టీకి బలమున్న చోట్ల పోటీ చేయాలని సీపీఐ కార్యదర్శివర్గం నిర్ణయించింది. ఈ విషయంపై మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. పొత్తులో భాగంగా సీపీఎం భద్రాచలం, పాలేరు, మిర్యాలగూడ స్థానాలను కోరుతున్నది. కాంగ్రెస్ తన మొదటి జాబితాలోనే భద్రాచలం స్థానాన్ని సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు ఖరారు చేసింది. ఆయా స్థానాల్లో కాంగ్రెస్‌లోనే పోటాపోటీ నెలకొంది. దీంతో కాంగ్రెస్ ఆ మూడు కేటాయిస్తే కలిసి పోదాం, లేదంటే ఒంటరిగా పోటీ చేద్దామనే యోచనలో ఆ పార్టీ ఉన్నది. పొత్తు అంశం తేల్చడంలో కాంగ్రెస్ జాప్యం చేస్తుండటంపై వామపక్ష నేతలు ఆగ్రహంతో ఉన్నారు. ఇతర వామపక్ష పార్టీలతో కలిసి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, వామపక్షాల మధ్య పొత్తు కుదిరే అవకాశాలు కనిపించడం లేదు.

## బీఆర్ఎస్ కార్యకర్త పాడె మోసిన మంత్రి ఎర్రబెల్లి

**నేటి ఫోకస్ న్యూస్, వరంగల్-అక్టోబర్17:**

పార్టీ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎప్పుడూ ముందే ఉంటారు. తాజాగా రాయపర్తి మండలం సన్నూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కోలా రామ్మూర్తి మంగళవారం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలు సుకున్న మంత్రి రామ్మూర్తి మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొని పాడే మోశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

---

### అభివృద్ధి కొనసాగాలంటే

## కేసీఆర్ గెలిపించాలి..

**మంత్రి గంగుల కమలాకర్**

**నేటి ఫోకస్ న్యూస్, కరీంనగర్-అక్టోబర్17:**

రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్‌ను మరోసారి గెలిపించాలని మంత్రి గంగుల కమలాకర్ కోరారు. కేసీఆర్ పాలనలో శాంతి భద్రతలు భేషుగ్గా ఉన్నాయన్నారు. శాంతి భద్రతలు ఉన్నచోటే అభివృద్ధి బాగా జరుగుతుందన్నారు. కేసీఆర్ చేతుల్లోనే తెలంగాణ క్షేమంగా ఉంటుందని స్పష్టం చేశారు. అభివృద్ధి.. ఆహ్లాదం.. ఆధ్యాత్మికానికి మారుపేరు కరీంనగర్.. మీ ఆకాంక్ష మేరకు అభివృద్ధి చేశాను. ఇంకా చేయాల్సి ఉందన్నారు. సమస్యలు చూసి పారిపోలేదు%ా% పోరాటం చేశానని తెలిపారు. మరోసారి అవకాశం ఇచ్చారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో నాలుగోసారి బరిలో దిగుతున్నాను.. తనను ఆశీర్వదించండి అని గంగుల కమ లాకర్ విజ్ఞప్తి చేశారు. కరీంనగర్‌లో గంగుల కమలాకర్ మీడియాతో మాట్లాడారు.



చారిత్రక నగరం కరీంనగరం.. ఉద్యమాలకు పెట్టింది పేరు ఈ గడ్డ అని మంత్రి గుర్తు చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం సింహగర్జనతో సమరశంఖాన్ని పూరించింది ఇక్కడి నుంచే అని తెలిపారు. ఎన్నో ఉద్యమాలకు, పోరాటాలకు వేదికగా నిలిచిన ఘనత కరీంనగర్‌ది అని పేర్కొన్నారు. తనను మూడు సార్లు గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు.. సీఎం కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ పదేండ్ల కాలంలో నగరాన్ని గొప్పగా అభివృద్ధి చేశామని చెప్పారు. కరీంనగర్‌లో మట్టి రోడ్డు లేకుండా చేశామని స్పష్టం చేశారు.

### పేద ప్రజలకు అండగా గులాబీ జెండా :

## ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, జోగులాంబ గద్వాల-అక్టోబర్17:**

పేద ప్రజలకు అండగా గులాబీ జెండా ఎల్లప్పుడూ ఉంటుందని గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలం గొర్లఖాన్‌దొడ్డి, చమన్ ఖాన్ దొడ్డి, ధరూర్ మండలం చిన్న పాడు గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ అమలు కాని




హామీలతో అధికారంలోకి రావాలని చూస్తుందని, వారి పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో మరింత అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగ దారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, పాల్గొన్నారు.



# డిసెంబర్ 8న ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్


**టాలెంటెడ్ యాక్టర్ నితిన్,** బ్యూటీ డాల్ శ్రీలీల హీరోహీరోయిన్లుగా నటిస్తోన్న ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్'. రైటర్ – డైరెక్టర్ వక్కంతం వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వరల్డ్ వైడ్‌గా డిసెంబర్ 8న ఈ సినిమాను భారీ ఎత్తున విడుదల చేయబోతున్నట్లు ఇటీవలే మేకర్స్ ప్రకటించారు. తాజాగా ఈ మూవీ షూట్‌లోకి యాంగ్రీమ్యాన్ రాజశేఖర్ జాయిన్ అయినట్లుగా మేకర్స్ ఓ వీడియోను అధికారికంగా విడుదల చేశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో రాజశేఖర్ పాత్ర చాలా వైవిధ్యంగా ఉండబోతుందని మేకర్స్ చెబుతున్నారు. విడుదల చేసిన వీడియోలో కూడా అదే తెలుస్తోంది. ఆయన పాత్ర ఏంటి? ఎలా ఉండబోతుందనేది క్లారిటీ లేదు కానీ.. ఈ వీడియో చూస్తుంటే మాత్రం.. వక్కంతం వంశీ ఏదో గట్టిగానే ప్లాన్ చేసినట్లుగా అయితే తెలుస్తోంది. మ్యూజికల్ జీనియస్ హారిస్ జైరాజ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడులైన 'డేంజర్ పిల్లా..' సాంగ్, నితిన్ లుక్స్ మంచి స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే. నితిన్ ఇప్పటి వరకు చేయనటువంటి పాత్రలో ఆకట్టుకోబోతు న్నారని, కచ్చితంగా ఆయన అభిమానులనే కాదు, ప్రేక్షకులను కూడా నితిన్ తన బ్రిలియంట్ పెర్ఫామెన్స్‌తో మెప్పించనున్నారని మేకర్స్ చెబుతున్నారు. క్యారెక్టర్ బేస్డ్ స్క్రిప్ట్‌తో.. 'కిక్' తర్వాత ఆ రేంజ్ జోన్‌లో ఈ సినిమా తెరకెక్కుతోందని.. ఆడియెన్స్‌కి రోలర్ కోస్టర్‌లాంటి ఎక్స్‌పీరియెన్స్‌నిస్తూ.. నవ్విస్తూనే సర్‌ప్రైజ్‌లతో సినిమా మెప్పించనుందని డైరెక్టర్ వక్కంతం వంశీ అన్నారు. శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్యమూవీస్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సుధాకర్ రెడ్డి, నికితా రెడ్డి ఈ మూవీని నిర్మిస్తున్నారు.

# మరదలితో కలిసి హనీమూన్‌కు.. టాప్ ట్రెండింగ్‌లో పరిణీతీ చోప్రా..



**బాలీవుడ్ హీరోయిన్ పరిణీతి చోప్రా** ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది. కొద్దిరోజులు క్రితమే ఆప్ యువ నాయకుడు రాఘవ్ చద్ధాతో రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లో ఆమెకు పెళ్లయింది. వీరిద్దరూ చైల్డ్‌హుడ్ ఫ్రెండ్. చాలాకాలంగా ఇద్దరి మధ్య ప్రేమాయణం నడుస్తోంది. పార్టీలు, రెస్టారెంట్లు అంటూ చెట్టాపట్టాలేసుకున బాగానే తిరిగారు. ఎన్నోసార్లు మీడియా కెమెరాలకు చిక్కారు. గత నెల 24 ఇద్దరూ మూడుముళ్ల బంధంతో ఒకటయ్యారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉండే పరిణితి చోప్రా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. రాఘవ్ చద్దాతో పెళ్లి తర్వాత అనంతరం గ్రాండ్‌గా హనీమూన్ ప్లాన్‌ను చేసుకుంటుందని భావించారు అంతా. కానీ పరి మాత్రం భర్తతో లేకుండా మాల్దీవులు వెకేషన్‌కు వెళ్లి బాగా ఎంజాయ్ చేస్తోంది. కానీ ఆమె ఈ వెకేషన్‌కు తన మరదలితో వెళ్లినట్లు తెలిపింది. 'నేను హానిమూన్‌కు వెళ్లలేదు. ఈ ఫోటోను నా మరదలు తీసింది. ఇది గర్ల్స్ ట్రిప్' అంటూ బికినీలో ఉన్న ఒక ఫోటో షేర్ చేసింది. ఆమె చేసిన పోస్ట్ చూసిన అభిమానులు నెటిజన్లు 'మరదలితో హనిమూన్ ఏంటి..? కొత్తగా పెళ్లైన వారు జంటగా వెళ్తే ఆ మధుర క్షణాలు చెప్పలేనివి' అని కొందరు కామెంట్ చేయగా, మరికొందరు పెళ్లై నెల కాలేదు భర్తతో కాకుండా మరొకరితో హనిమూన్ ఎంజాయ్ చేస్తున్నావా' వైరల్ కామెంట్స్ చేస్తున్నారు.

# నాన్న నుంచే అవన్నీ నేర్చుకున్నా..



**ప్రేక్షకులు మనకు స్టార్‌డమ్** ఇస్తే.. దాని ద్వారా వచ్చే ఒత్తిడిని కూడా స్వీకరించాల్సిందేనని సూపర్‌స్టార్ మహేష్‌బాబు అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మహేష్–నమ్రత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ తన తండ్రి దివంగత కృష్ణను గుర్తుచేసుకున్నారు. "నేను నటించిన సినిమాలు విజయం సాధించనప్పుడు నిరుత్సాహ పడతాను. ఓ సినిమా వెనుక ఎంతోమంది కష్టం, అంచనాలు ఉంటాయి. కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కకపోతే బాధ కలగడం సహజం. అయితే దాని పూర్తి బాధ్యత నేనే తీసుకుంటాను. అలాగని అదే ఆలోచిస్తూ కూర్చోను. తర్వాతి సినిమాపై మరింత దృష్టి సారిస్తాను. ఎంతోమంది అభిమానులు చూపించిన ప్రేమతో ఈ స్టార్‌డమ్ వచ్చింది. ఏ హీరో అయినా స్టార్‌డమ్‌తో వచ్చిన ఒత్తిడిని కూడా అంగీకరించాలి. ఈ విషయం మా నాన్న దగ్గర నుంచి నేర్చుకున్నా. క్రమశిక్షణ, వినయం.. వంటి వాటి ప్రాముఖ్యతను ఆయనే నేర్పించారు. విజయం ఒక్కసారిగా రాదని ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటేనే వరిస్తుందని నాన్న చెబుతుండేవారు" అని మహేశ కృష్ణ గురించి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మహేష్ త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా నటిస్తున్నారు. 'అతడు', 'ఖలేజా' తర్వాత వీళ్లిద్దరి కాంబోలో రానున్న మూడో చిత్రమిది. తప్పకుండా హ్యాట్రిక్ అవుతుందని చిత్ర బృందం ధీమాగా ఉంది. మహేశ జోడీగా శ్రీలీల, మీనాక్షి చౌదరి నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తర్వాత మహేశ రాజమౌళితో ఓ సినిమా చేయనున్నారు.